క్లుప్తంగా

ఘనంగా సాయి మందిర వార్షికోత్సవం



వేడుకల్లో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు లక్ష్మీనగర్‌లోని శ్రీసాయినాథుడి మందిర వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ బాబాను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ పెద్దలు ఆయనకు స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని బాబావారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకుడు నమ్మి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా మరిడిమాంబ పండగ



తోడపెద్దు వెంట సారెతో వస్తున్న గాంధీజీ వీధి మహిళలు

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం వాసుల గ్రామదేవత మరిడిమాంబ పండగను ఆదివారం గాంధీజీవీధికి చెందిన శ్రీ వినాయక సేవా సంఘం ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు.గాంధీజీవీధికి చెందిన వివిధ కుల సంఘాల వారు అమ్మవారికి వివిధ రకాల పిండి వంటలను, పండ్లు,పుష్పాలను సారే రూపంలో సమర్పించారు.మేళ తాళాల నడుమ, పలువురు యువత నృత్యాల మధ్య పండగ అంగరంగ వైభవంగా సాగింది. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు శీర శ్రీనుయాదవ్,అధ్యక్షుడు సర్వసుద్ధి పైడిబాబు యాదవ్,ప్రధాన కార్యదర్శి చట్టి సూరిబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వివేకంతో ముందడుగు వేయాలి



సేవియర్ లూథరన్ చర్చిలో పాస్టర్, మహిళలతో సిస్టర్ క్రిష్టి దుర్రైరాజ్

గోపాలపట్నం: మహిళలు జ్ఞానం, వివేకంతో ముందడుగు వేయాలని చెన్నైకు చెందిన ఇంప్యాక్ట్ స్టూడెంట్ మిషన్ సిస్టర్ క్రిష్టి దుర్రైరాజ్ అన్నారు. ఆదివారం లక్ష్మీనగర్ ఎఫ్ బ్లాక్‌లోని సేవియర్ లూథరన్ చర్చ్‌లో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా భవిష్యత్తుపై ఆశతో జీవించాలని సూచించారు. దేవునిపై విశ్వాసంతో ఉండాలన్నారు. కుటుంబంతోపాటు సమాజాన్ని మార్చే శక్తి మహిళలకు మాత్రమే ఉందన్నారు. అనంతరం మహిళలు ప్రత్యేక గీతాలు ఆలపించారు. పాస్టర్ రెవరెండ్ లంకపట్టి జాకబ్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చర్చి కార్యవర్గ అధ్యక్షుడు ఎల్.డోరతి జాకబ్, కోశాధికారి టి.సుభామని జాకబ్ రాజు, కార్యదర్శి నయోమి హెప్సిబా, ఉపాధ్యక్షురాలు కె.మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులపై రౌడీషీట్

గోపాలపట్నం: ఆర్అండ్‌బీ జంక్షన్ సమీపంలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన మూగ, చెవిటి వ్యక్తి తేజ హత్య కేసులో ముద్దాయిలుగా ఉన్న ముగ్గురిపై వెస్ట్ జోన్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి రౌడీ షీట్ ఓపెన్ చేశారు. ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలు.. అంబేడ్కర్‌కాలనీకి చెందిన తేజను కత్తితో పొడిచి హత్యకు పాల్పడిన ముద్దాయిలు రావాడ జగదీష్, రావాడ ఉదయ్ భాస్కర్, ఈతలపాక రాజ్‌కుమార్‌పై ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ తెరిచారు. ఇకపై ఎలాంటి కొట్లాటల్లో పాల్గొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చంద్రబాబు ప్రోద్బలంతోనే సీఎం జగన్‌పై దాడి

- వైఎస్సార్‌సీపీ 'పశ్చిమ' ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్
- మర్రిపాలెం వుడా లేఅవుట్ కార్యాలయం వద్ద నిరసన
- చంద్రబాబు ఫొటోలతో కూడిన పోస్టర్లు దహనం చేసిన కార్యకర్తలు



ఫ్లకార్డులను దహనం చేస్తున్న మహిళలు



చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న మహిళా నాయకులు

గోపాలపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై రాళ్ల దాడి వెనుక టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రోద్బలం ఉందని, ఆయన అండదండలతోనే ఈ దాడి జరిగిందని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ మండిపడ్డారు. సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తూ ఆదివారం మర్రిపాలెం వుడా లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలు, నాయకులతో కలిసి రాస్తారోకో, మానవహారం నిర్వహించారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చంద్రబాబు ఫొటలతో ఉన్న కరపత్రాలను వైఎస్సార్‌సీపీ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేమంతా సిద్ధం బస్సుయాత్రకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని తనంతో ఈ దారికి పాల్పడ్డారని ఆరోపించారు. టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావునే వెన్నుపోటు పొడిచి పార్టీని కబ్జా చేసిన నాయకుడు చంద్రబాబు అని దుయ్యబట్టారు. ఇలాంటి కుటిల రాజకీయాలు చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఇలాంటి కుట్రలకు, దాడులకు భయపడమని, ప్రజల అండదండలు జగన్ మోహన్‌రెడ్డికి మెండుగా ఉన్నాయన్నారు. విష సంస్కృతిని వీడకపోతే టీడీపీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ దాడులకు పాల్పడే సంస్కృతి తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు. ప్రజలు వీరి చర్యలు గమనిస్తున్నారని తమ ఓట్లతో టీడీపీని మట్టి కరిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎన్నిలక పరిశీలకుడు ఎస్‌ఏ రహమాన్, బెహరా భాస్కర రావు, వార్డు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

జగన్‌ను సీఎం చేయడానికి మేం సిద్ధం



జగన్‌ను సీఎం చేసేందుకు మేము సిద్ధం అంటున్న ఆడారి ఆనంద్‌కుమార్, పరిశీలకురాలు ఉమారాణి కార్పొరేటర్లు లావణ్య, పి.వి.సురేష్, నాగేశ్వరరావు తదితరులు

58వ వార్డు ప్రజల స్పష్టీకరణ

మల్కాపురం: చంద్రబాబు వంటి నయవంచకుడిని దూరం పెట్టి.. జగన్ వంటి ఉత్తమ నాయకుడిని సీఎంగా ఎన్నుకునేందుకు మేము సిద్ధంగా ఉన్నాం .. మీరు సిద్ధంగా ఉన్నారా అని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అడగడంతో సమావేశంలో పాల్గొన్న వారు మేము కూడా సిద్ధం అంటూ చేతులు ఎత్తి నినదించారు. జీవీఎంసీ 58వ వార్డు ములగాడలో ఆదివారం పార్టీ సీనియర్ నాయకుడు గులిగిందల కృష్ణ, వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య ఆధ్వర్యంలో భారీ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న బస్సు యాత్రకు ప్రతి జిల్లాలో విశేష స్పందన లభిస్తుందన్నారు. జగన్ దమ్ము ఉన్న నాయకుడు కాబట్టే ప్రజలను నమ్మి ఒంటిరిగా ఎన్నికలకు వెళుతున్నారన్నారు.

చంద్రబాబు ఒంటరిగా వెళ్లలేక కూటమి జత కట్టారని ఎద్దేవా చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా అంతిమ విజయం జగన్‌దే అని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో పార్టీ పశ్చిమ ఎన్నికల పరిశీలకురాలు పీలా ఉమారాణి, 60, 40 వార్డుల కార్పొరేటర్లు పి.వి.సురేష్, కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు,ఎస్సీ సెల్ ప్రతినిధి పూండి మల్లేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

కుట్ర రాజకీయాలు చంద్రబాబు నైజం

మల్కాపురం: కుట్ర రాజకీయాలు చేయడం టీడీపీ అధినేత చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 59వ వార్డు గణపతినగర్ కొండ ప్రాంతంలో కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి ఎన్నికల్లో తనను గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు ఎన్నికల్లో ఓటమి తప్పదని భావించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం తథ్యమని, మళ్లీ మా నాయకుడు జగన్ ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. ఎన్నికల అనంతరం చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు తెలంగాణకు పారిపోవడం ఖాయమన్నారు. విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని, తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఆనంద్‌కుమార్ అభ్యర్థించారు. పశ్చిమ ఎన్నికల పరిశీలకురాలు పీలా ఉమారాణి, ఇండస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్ యాదవ్, పార్టీ వార్డు అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.



గణపతినగర్‌లో మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌కుమార్

పేదల పక్షపాతి సీఎం జగన్

సింథియా: రాష్ట్రంలోని పేద ప్రజలను అభివృద్ధిబాటలో నడిపించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్ 161వ పోలింగ్‌బూత్ పరిధిలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి పిలక రామ్మోహనరెడ్డి, వార్డు అధ్యక్షుడు సోమాదుల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆనంద్‌కుమార్‌ను, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం



మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్. పాల్గొన్న ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు

మల్కాపురం: ఆర్య వైశ్యులకు ఎప్పుడూ అండగా ఉంటామని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. పారిశ్రామిక ప్రాంతంలోని 7 వార్డులకు చెందిన ఆర్య వైశ్య సంఘాల ప్రతినిధులు,సభ్యులతో ఆదివారం శ్రీహరిపురంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్య వైశ్యుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి గుర్తింపు ఇచ్చారన్నారు. ఆర్య వైశ్యులు జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో 60వ వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు,జేసీఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు, 59వ వార్డు పార్టీ అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 200 మంది చేరిక



పార్టీలో చేరిన యువతతో పిల్లా రమాకుమారి, గుండుపు నాగేశ్వరరావు

మల్కాపురం: వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని గ్రహిస్తున్న యువత, మహిళలు టీడీపీ, జనసేన పార్టీలను వీడి తమ పార్టీలో భారీగా చేరుతున్నారని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. 40వ వార్డు షిప్‌యార్డ్ కాలనీ, చింతలలోవ, కాకరలోవ, బొబ్బిలి వీధి, ఏకేసీ కాలనీల నుంచి సుమారు 200 మంది యువత, మహిళలు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. 59వ వార్డు నక్కవానిపాలెంలోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రమాకుమారి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల ఫలితాల అనంతరం టీడీపీ, జనసేనలు వారి వారి దుకాణాలను మూసుకోవాల్సిందేన్నారు. వైఎస్సార్‌సీపీ సామాన్యుల పార్టీ అని, పార్టీని నమ్ముకుని వచ్చిన ప్రతి ఒక్కరికీ తప్పక గుర్తిస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ గెలుపు కోసం పార్టీలో చేరిన యువత, మహిళలు శ్రమించాలని రమాకుమారి కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ అధ్యక్షుడు బద్రీనాథ్, మహేష్, కోట్నాన రవి, కేబుల్ రాజు, గుండపు అశోక్, బాలకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దార్శనికుడు అంబేడ్కర్

- కొనియాడిన వక్తలు
- వాడవాడలా అంబేడ్కర్‌కు నివాళులు



రవాణా శాఖ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న డీటీసీ రాజారత్నం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను పశ్చిమ నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

గోపాలపట్నం: మర్రిపాలెం వుడా లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఆడారి ఆనంద్ కుమార్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దేశానికే ఆర్శనీయుడన్నారు. ఆయన ఆలోచనలతో రూపు దిద్దుకున్న రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకుడు ఎస్‌ఏ రహమాన్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ కృష్ణ, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

- రవాణా శాఖ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఉప రవాణా కమిషనర్ రాజారత్నం అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్టీవో ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు, మోటారు వాహన తనిఖీ అధికారులు ఏఎస్ గణేష్, బాలాజీరావు, సుధీర్, రాజారావు, కె.శ్రీనివాస్, మాధవి తదితరులు పాల్గొన్నారు.
- ఎస్ఎస్‌టీఎల్ మానసి ఆడిటోరియంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి డైరెక్టర్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, పంజాబ్ ప్రభుత్వ అడిషనల్ చీఫ్ సెక్రటరీ జి. రమేష్ కుమార్, డాక్టర్ సిర్ర కరుణరాజు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ జీవిత చరిత్ర ఒక తెరిచిన పుస్తకం వంటిదన్నారు. ఎస్ఎస్‌టీఎల్ కల్యాణ్ మంచ్‌వైస్ ప్రెసిడెంట్ కృష్ణ దాస్ చేతుల మీదుగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గాజువాక స్ఫూర్తి ఆర్ఫనైజ్‌హోమ్, డిజైర్ సొసైటీ సంస్థలకు రూ10,000 చొప్పున అందించారు. కార్యక్రమంలో సెలబ్రేషన్స్ కమిటీ చైర్మన్ రవి ఆనంద్ కుమార్, ఎస్ఎస్‌టీఎల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయీస్‌అసోసియేషన్ ప్రెసిడెంట్ అర్జున్‌కుమార్, ఎస్ఎస్‌టీఎల్ సివిలియన్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జేఎస్ వర్మ పాల్గొన్నారు.
- 89వార్డులో కొత్తపాలెం ఎర్ర చెరువు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ క్లస్టర్ అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ పూల మాలలు వేసి నివాళులర్పించారు.
- 89వ వార్డు కొత్తపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి డీకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దొడ్డి కిరణ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.
- జీవీఎంసీ 91వ వార్డు లక్ష్మీనగర్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి యలమంచిలి మున్సిపల్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమా కుమారి, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు.
- బాజీ జంక్షన్ తోట పోలమాంబ వీధిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.
- గోపాలపట్నం బెహరా భాస్కరరావు ఇంటి వద్ద నాయకులు, కార్యకర్తలతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు పాల్గొన్నారు.



వుడా లేఅవుట్ పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఆనంద్‌కుమార్, శ్రీధర్



ఎస్ఎస్‌టీఎల్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీనివాసరావు తదితరులు



ప్రకాష్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కొణతాల సుధ



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాంజీ భీమ్ రావ్ ఎస్సీ సంఘ సభ్యులు



లక్ష్మీనగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న రమాకుమారి, బెహరా భాస్కరరావు



గోపాలపట్నంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బెహరా భాస్కరరావు



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు




మల్కాపురం శాఖా గ్రంథాలయంలో..



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కార్పొరేటర్లు లక్ష్మణరావు, నాగేశ్వరరావు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కలిదిండి బద్రీనాథ్, పిల్లా రమాకుమారి



షిప్‌యార్డ్‌కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



62వ వార్డులో..



కొత్తపాలెంలో నివాళులర్పిస్తున్న డీకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దొడ్డి కిరణ్



కొత్తపాలెంలో నివాళులర్పిస్తున్న గోపాలకృష్ణ

మల్కాపురం: గొప్పదార్శనికుడు బీఆర్ అంబేడ్కర్ అని పలువురు వక్తలు కొనియాడారు. అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని వాడవాడలా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు ఘన నివాళులర్పించారు.

జీవీఎంసీ 61వ వార్డు ప్రకాషనగర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి కార్పొరేటర్ కొణతాల సుధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ దేశానికి, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అంబేడ్కర్ చేసిన సేవలను గుర్తు చేశారు.కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు జి.వి.ఎస్.ఎన్.రాజు (కేబుల్ వాసు),నాయకులు దాడి సత్యనారాయణ,చట్టి నూకరాజుయాదవ్,బూస అప్పలరెడ్డి,రావాడ అప్పారావు,దాసరి రవి,శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

- మల్కాపురం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి అజేయ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి,ప్రముఖ రచయిత సత్తిరాజు పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- 59వ వార్డులోని వైఎస్సార్‌సీపీ కార్యక్రమంలో అంబేడ్కర్ చిత్రపటానికి వార్డు పార్టీ అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ,అమరావతి,గుంట సుందరరావు,గాలి సన్యాసిరావు,విళ్లూరి కృష్ణారావునాయుడు,గొందేశి సత్యనారాయణరెడ్డి తదితరులు నివాళులర్పించారు.

సింథియా: జీవీఎంసీ 40వ వార్డు షిప్‌యార్డ్‌కాలనీ ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహానికి సంస్థ జీఎం(ప్రొడక్షన్) అశోక్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహానికి కంపెనీ సెక్రటరీ బేగ్, హెచ్ఆర్ కోటేశ్వరరావు, ఎస్సీ,ఎస్టీ సెల్ ఆఫీసర్ శ్రీకాంత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. షిప్‌యార్డ్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అప్పలకొండ, ప్రధానకార్యదర్శి అనిల్‌కుమార్, గౌరవాధ్యక్షులు శ్రీనివాసరావు, రవికుమార్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 62వ వార్డు పరిధిలోని త్రినాథపురం, దుర్గానగర్, ఎస్సార్‌కాలనీ, ఎన్టీఆర్‌కాలనీ, అంబేడ్కర్‌కాలనీ, ప్రకాష్‌నగర్ తదితర ప్రాంతాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వార్డులోని పలు ప్రాంతాల్లో మజ్జిగ చలివేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు భీశెట్టి గణేష్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 63వ వార్డు కాకరలోవలో అంబేడ్కర్ విగ్రహానికి 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ మోనటరింగ్ మెంబర్ పూండి మల్లేష్, నాయకులు కొట్నాన రవి, సెక్రటరీ రమణ పాల్గొన్నారు.
- కాకరలోవలో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ టీయూ ఇన్‌చార్జి కలిదిండి బద్రీనాథ్, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి పిలక రామ్మోహనరెడ్డి, సోమాదుల సురేష్, కొట్నాన రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.